

**విలేకరులు కావలెను!**

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

2లో


ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 23-03-2025 | సంపుటి : 15 | సంచిక : 239 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




## తెలంగాణలో అధికారం మళ్లీ బిఆర్‌ఎస్‌దే



- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

**గజ్వేల్- నీలగిరివార్త :** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్‌ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పా రు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాద యాత్ర బృందంతో కేసీఆర్ సమావేశ మ య్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా

మిగతా 2వ పేజీలో...

## బలగం తగ్గితే బలం తగ్గుతుంది!

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

**చెన్నై- నీలగిరివార్త :** జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజ కీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగి లిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకా రం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని

మిగతా 2వ పేజీలో...




### దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు

2లో





### మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

2లో

- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం
- కావాలనే కేంద్రం దక్షిణాదిపై వివక్ష
- మాజీ మంత్రి కేటీఆర్




### స్టాలిన్ మీటింగ్‌లో అందరికీ అవినీతి చరిత్ర

- బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలే నని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం

మిగతా 2వ పేజీలో...



### ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

- 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ
- రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేం ద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు

మిగతా 2వ పేజీలో...

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం
- రంజాన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న



పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని

మిగతా 2వ పేజీలో...

## త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

- వ్యవసాయ మార్కెట్ కమిటీలపైనా దృష్టి
- కసరత్తు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి- నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది.. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు.. ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు.. 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా సిద్ధం అవుతోందని సమాచారం. చైర్మన్ పద వులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు రాగా.. ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు సాగుతున్నాయి.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది సర్కార్.. ఇప్పటికే పాలకమండళ్ల



నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్థాయి నివేదిక వెళ్లగా.. తెలుగుదేశంతో పాటు- బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా కూడా చంద్రబాబు వద్దకు చేరిందని సమాచారం. ఈసారి మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించ నున్నారు.. దేవాలయ కమిటీ

మిగతా 2వ పేజీలో...

### వీఆర్వోలు వస్తున్నారు!

- జీపీవోగా పేరు మార్పు
- కొత్తగా 10,954 మంది నియామకం
- బీఆర్‌ఎస్ రద్దు చేసిన వ్యవస్థ పునరుద్ధరణ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రెవె న్యూ శాఖలో కొత్తగా 10,954 మంది గ్రామ పాలనాధికారులను నియమించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలనాధికారుల

మిగతా 2వ పేజీలో...

## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

- కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

**సిద్దిపేట- నీలగిరివార్త :** బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉ ద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి



పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉ న్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా,

మిగతా 2వ పేజీలో...

## కోమటిరెడ్డి చెప్పినవి అసత్యాలు!

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపణ
- సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు నిర్మాణం గురించి సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పలు వివరాలు తెలిపిన విషయం తెలిసిందే! తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిపై బీఆర్‌ఎస్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి కోమటిరెడ్డిపై హరీశ్ రావు, ఇతర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చారు. సభలో రోడ్ల అభివృద్ధిపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసత్యాలు చెప్పారని, చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్నకు సంబంధించి కోమటి రెడ్డి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ



పట్టించే విధంగా ఉందని స్పీకర్‌కు చెప్పారు. బీఆర్‌ఎస్ పాలనలో సీఆర్‌ఎస్ నిధులు రాలేదని, నల్లగొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటా యించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదని కోమటి రెడ్డి ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని అన్నారు. స్పీకర్ కు ఇందుకు సంబంధించిన ఆధారాలను సమర్పించారు. వెంటనే కోమటి రెడ్డిపై

మిగతా 2వ పేజీలో...

## హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

**పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క**



**హైదరాబాద్- నీలగిరివార్త :** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌషిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటు-న్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఔట్!

- కొత్తఉద్యోగాల సంగతి దేవుడెరుగు
- ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్వాసన
- చిరుద్యోగాలను గుంజుసేందుకు ప్రభుత్వం సిద్ధం
- మేం వండి సిద్ధం చేసిన వంటకాల్ని, వడ్డిస్తున్న కాంగ్రెస్!
- క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపణల పర్వం.

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల కాలం లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చింది. ఈ మంత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలు మంత్రులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతి రోజూ జపిస్తూనే ఉంటారు. మరో వంక ఇందులో గత ప్రభుత్వం ఖాతాలోకి ఎన్ని పోతాయి,కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలోకి ఎన్ని వస్తాయి అనే చర్చ ఒకటి జరుగుతూనే వుంది. ప్రక్రియ మొత్తం పూర్తి చేసి, ఎన్నికలకోడ్ కారణంగా ఆగిపోయిన, నియామాకాలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఖాతాలో కలుపుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. మేము వండి సిద్ధం చేసిన వంటకాలను వడ్డించి క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇలా అటు కారు పార్టీ, ఇటు హస్తం పార్టీ క్రెడిట్ మాదంటే మాదని వాదులాడుకోవడం కూడా రోజు చూస్తున్నదే. అందులో ఏది నిజం, ఏది అబద్ధం అనే విషయాన్ని పక్కన పెడితే, ఇప్పుడు నిరుద్యోగ య-ువత కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంతన్న సర్కార్ , ఉన్నదీ పోయింది.ఇంకొకటీ పోయింది అన్నట్లు, కొత్త ఉద్యోగాల సంగతి దేవుడెరుగు. ఉన్న చిరుద్యోగాలను గుజుజునేందుకు సిద్దంమవుతోంది. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్వాసన చెప్పేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఏదో చెప్పలేని వ్యతిరేకత ఇబ్బంది ఉన్నట్లుది.

## హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరపున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.


## జనాభా ప్రాతిపదికగా విభజిస్తే తీరని నష్టం

**డీలిమిటేషన్‌పై పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల**

**విజయవాడ - నీలగిరివార్త :** జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమే అని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని అన్నారు. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని తెలిపారు. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు-49,41,54 కలిపి 144 అని.. ఇది కాదా వివక్ష చూపడం అంటే అని ప్రశ్నించారు. యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే... సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితమవుతుందన్నారు.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు



**చెన్నై- నీలగిరివార్త :**
డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూ-పాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా, రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు-పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

# తెలంగాణలో అధికారం మళ్లీ బిఆర్ఎస్‌దే

మొదటిపేజీ తరువాయి..

పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి.



తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యాలను ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు.

# బలగం తగ్గితే బలం తగ్గుతుంది!

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటే షన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.

### త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

మొదటిపేజీ తరువాయి..

చైర్మన్ తో పాటు- సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధం అవుతోంది..మరోవైపు.. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తు చేస-్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.. ఇప్పటికే మార్కెట్ కమిటీ-ల నియామకాలకు సంబంధించిన పక్రియ మొదలు అయ్యింది.. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది అధిష్టానం.. రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీ చేయబోతున్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీలకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారట.. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు కూడా సీఎం దగ్గరకు చేరాయట.. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ- చైర్మన్లతో పాటు- డైరెక్టర్ల పదవులు దక్కే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. మొత్తంగా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు నేతలకు.. ఈ దఫాలు పదవులు దక్కనున్నాయి..

## వీఆర్వోలు వస్తున్నారు!

మొదటిపేజీ తరువాయి..

పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవె-న్యూ అధికారుల వ్యవస్థకు జీపీవో గా నామకరణం చేసింది. ఇప్పటిదాక వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుంచి ఆప్షన్లను తీసుకుని గ్రామ పాలనాధికారులుగా నియమకాలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సీఎంరేవంత్ రెడ్డిఅధ్యక్షతన జరిగిన కెబినెట్ సమావేశంలోతీసుకున్న నిర్ణయం మేరకు రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వో, వీఆర్ఏలను జీపీవో పేరుతో పునరుద్ధరించినట్లయ్యింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిందని, క్షేత్ర-స్థాయిలో రెవెన్యూ అధికారుల అవసరమేలేదనే అభిప్రాయంతో 2022లో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసింది. అప్పటికే వీఆర్‌వోలుగా, వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని వారి అర్హతల ఆధారంగా ఇతర శాఖలల్లోకి బదలాయించింది. జూనియర్ అసిస్టెంట్లుగా,సీనియర్ అసిస్టెంట్లు గా, అటెండర్లుగా ఇతర శాఖల్లో సర్దుబాటు కావడంతో నానా పాట్లు పడ్డారు. వీఆర్‌వో అంటే గ్రామంలో కీలకమైన అధికారిగా కేవలం భూములరికార్డుల నిర్వహణ కే పరిమితం కాకుండా, అధికారుల పర్యటనలు, ప్రజాప్రతినిధుల పర్యటనల సందర్భంలో కీలకంగా వ్యవహరించేవారు. అలాంటి కీలకమైన వ్యవస్థను గత ప్రభుత్వం నిందారోపణలతో రద్దుచేసిందనే అభిప్రాయంతో ఉన్న వీఆర్వోలు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పేరుతోనైనా మళ్లీఈ వ్యవస్థనుపునరుద్ధరించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్టాలిన్ మీటింగ్‌లో అందరికీ అవినీతి చరిత్ర

మొదటిపేజీ తరువాయి..

సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని బండి విరుచుకుపడ్డారు.



# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశా-రు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశా-రు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

మొదటిపేజీ తరువాయి..

చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రవ-త్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

## కోమటిరెడ్డి చెప్పినవి అసత్యాలు!

మొదటిపేజీ తరువాయి..

సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అనుమతించాలని కోరారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం గురించి సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పలు వివరాలు తెలిపిన విషయం తెలిసిందే. శాసనసభలో మాజీ మంత్రి హరీశ్ రావు అడిగిన ప్రశ్నలకు కూడా ఆయన సమాధానమిచ్చారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన సమాధానంపై బీఆర్ఎస్ అభ్యంతరాలు తెలుపుతోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.



# భారీ వర్షానికి అతలాకుతలమైన నగరం



కూకట్ పల్లి మార్చి 22 నీలగిరి వార్త

శుక్రవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి కూకట్ పల్లి బాలానగర్ ఫతేనగర్ రాజు కాలనీ బోయిన్ పల్లి చింతల్ కుత్బుల్లాపూర్ షాపుర్ జీడిమెట్ల లోని పలు ప్రాంతాలలో రోడ్లు వర్షపు నీటితో నిండిపోయాయి. రోడ్లు మొత్తం బురదమయంగా మారాయి వర్షానికి రహదారులు చిత్తడిగా మారడంతో పాదాచారులు వాహనదారులు రహదారిపై వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. పదవ తరగతి పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులు రహదారిపై నడవలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారుల పట్ల అధికార యంత్రాంగం దృష్టి సారించాలని పలు ప్రాంత కాలనీవాసులు కోరుతున్నారు.

# కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీని వదిలేది లేదు మాజీ మంత్రి మల్లారెడ్డి

కూకట్ పల్లి మార్చి 22 నీలగిరి వార్త



మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు పలు పత్రికలలో వార్తా చానల్లో వస్తున్న వార్తల పట్ల ఆయన వివరణ ఇచ్చారు. తన నియోజకవర్గం అభివృద్ధి మెడికల్ ఇంజనీరింగ్ సీట్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైనట్లు ఆయన చెప్పారు. అంతేగాని తాను బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి వెళ్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన అన్నారు. ఈ వార్తల పట్ల తన నియోజకవర్గంలో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నుంచి పోటీకి తన కుటుంబం నుండి నలుగురు సిద్ధంగా ఉన్నట్లు ఆయన అన్నారు. జమిలి ఎన్నికలు వస్తే ఎంపీగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన మీడియాకు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాకు ప్రాణంతో సమానమనీ కెసిఆర్ అంటే తనకు ఎనలేని అభిమానమని ఆయన అన్నారు.

# గతంలో రైతుల పరిస్థితిపై శాసనమండలిలో పాట పాడిన గోరేటి వెంకన్న...

కూకట్ పల్లి మార్చి 22 నీలగిరి వార్త



గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని నీళ్లు లేక నిధులు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడేవారని ఆయన అన్నారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత పరిస్థితులు భిన్నంగా మారాయని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక రాష్ట్రాన్ని సాధించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ కోదండరాం కేసిఆర్ విద్యార్థి అమరుల త్యాగాలు గొప్పయని ఆయన కొనియాడారు. గతంలో రైతుల పరిస్థితిపై తన కళా నైపుణ్యాన్ని శాసనమండలిలో పాట ద్వారా వివరించారు. కానీ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రస్తుత పరిస్థితులు మారాయని ఆయన అన్నారు.

# శుక్రవారం రాత్రి ఈదురు గాలులు, వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి



కూకట్ పల్లి మార్చి 22 నీలగిరివార్త

ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ఈదురు గాలులు, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అప్రమత్తం చేశారు. వెంటనే సంబంధిత జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ని ఆదేశించారు. తర్వాత సంబంధిత జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన శాంతి కుమారి , రానున్న 48 గంటలలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని సూచన ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలంటూ అవసరమైన సూచనలు చేశారు..

# పోలీసులు ఐపీఎల్ బెట్టింగ్‌పై కఠిన చర్యలు

భిక్కనూర్ మార్చి 22 (నీలగిరి వార్త)




నేడు ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ల నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలను అరికట్టేందుకు భిక్కనూర్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచనల మేరకు భిక్కనూర్ సీఐ సంపత్ ఆధ్వర్యంలో దోమకొండ, బిబిపేట్, రాజంపేట, భిక్కనూర్ మండలాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సీఐ సంపత్ శనివారం మాట్లాడుతూ, ఐపీఎల్ బెట్టింగ్‌కు అలవాటు పడే వారిలో చాలా మంది తమ ఆర్థిక స్థితిని కోల్పోయి కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు టెక్నికల్ టీం, స్పెషల్ టీంల సహాయంతో బెట్టింగ్ నిర్వహించే వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆన్లైన్ బెట్టింగ్‌పై నిఘా

ఇటీవల కొన్ని ప్రభుత్వ నిషేధిత బెట్టింగ్ యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్లైన్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూశాయని, ఇలాంటి యాప్‌లను ప్రమోట్ చేసిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ యాప్‌లను వినియోగిస్తూ బెట్టింగ్‌కు పాల్పడే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమాచారం అందించండి, గోప్యత వుంటుంది. బెట్టింగ్ గురించి సమాచారం తెలిసిన వారు 100 నెంబర్‌కు లేదా భిక్కనూర్ సీఐ సంపత్ (ఫోన్: 8712686153) నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు హామీ ఇచ్చారు.

# స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేయాలి

## జిల్లా కోర్టు జడ్జి వర ప్రసాద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి.పి.ఎన్ .డి.టి. ( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా ) చట్టం అమలు కోసం జిల్లా మల్టి మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించబడినది. ఇట్టి సమావేశంలో జిలా జడ్జ్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులు , రిజిష్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండేటట్లు చూడాలి మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా చట్టంలో గల నిబంధనలు అమలు జరిగేలా పర్యవేక్షించాలి మరియు ఈ చట్టంలోని నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాల పట్ల కఠిన వైఖరితో తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాల పై తీవ్రమైన చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు . ఇట్టి సమావేశం అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదు, ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా ఉంటే వెంటనే వారికి



నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని , అర్హత గల వైద్యులు రాసిన మందులనే మెడికల్ షాప్ లలో ఇవ్వాలని మందుల చీటీ లేకుండా మందులు ఇస్తున్న మెడికల్ షాప్ ల పైన చర్యల కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.. నిబంధనలు పాటించని ఆసుపత్రుల పైన స్కానింగ్ కేంద్రాల పైన చట్ట రీత్యా చర్యల కోసం అవసరమైతే కేసులు పెట్టాలి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కోర్టు జడ్జి వర ప్రసాద్, అడిషనల్ ఎస్.పి. వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ప్రోగ్రాంఅధికారులు. డా.శిరీష, డా.విద్య, డా.ప్రభు కిరణ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డా.అరవింద్ , ఇంచార్జి డెమో వేణుగోపాల్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారిచలపతిఇతరవైద్యసిబ్బంది పాల్గొన్నారు..

# ఉగాది నుంచి ఆడబిడ్డలకు సన్నబియ్యం

**- పెనుబల్లి మండలం పర్యటనలో మంత్రి పొంగులేటి**

**- రామ చంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన**

**- కల్లూరులోనూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 22

కల్లూరు : ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ వ్యవధిలో మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని ఇందుకు గాను ఇప్పటి వరకు 5,450 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని పేర్కొన్నారు. రూ. 20,676కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఏడాదిలోనే 56వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. రూ. 500కే గ్యాస్ అందించిన ఘనత తమదేనన్నారు. తాజాగా మూడు రోజుల క్రితం రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఒక్కో నియోజక వర్గంలో సుమారు 4000మందికి పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 25లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 7లక్షల కోట్లకు పైగా అప్పులకు ప్రతినెల రూ. 6500 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని తెలిపారు. ఆ కారణంగానే కొన్ని హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో ఇరవై లక్షల ఇళ్లు పేదలకు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు. తొలి విడతలో ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు ఇచ్చామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500బోనస్ కూడా ఇచ్చామని తెలిపారు. ఇన్ని చేస్తున్నా ప్రతి పక్షాలు ఓర్వలేక తమ పై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రామచంద్రపురంలో కొంతమంది రైతులు ఏళ్లుగా ప్రభుత్వ అటవీ భూమిని సాగు



చేసుకుంటున్నారని వాటికి ప్రభుత్వం తరుపున చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో అవిరామ్ సర్వీస్ స్టేషన్ ను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

- అదేవిధంగా కల్లూరు మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి ఎర్రబోయినపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ లకు శంకుస్థాపన చేశారు. పెద్దకోరుకొండి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ తో పాటు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి ప్రసంగించారు.

# చెదిరిన బతుకుల్లో పదవుల పండుగ

**రాష్ట్ర వ్యాప్తంగా 10,954 జీపీఓ పోస్టులు .**

**జీ ఓ నెంబరు 41 ద్వారా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**పూర్వ వీఆర్వోల కుటుంబాల్లో పెల్లుబుకుతున్న హర్షం**

**ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం**

**సీఎం రేవంత్, రెవెన్యూ మంత్రి శీనన్న కు కృతజ్ఞతలు**

**తెలిపిన టీవీఅహర్ ఓ డబ్ల్యూ ఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**

**టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు**

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో మార్చి 22

గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 41 తో చిన్నా భిన్నమై, చెట్టుకొకరు పుట్టకొకరుగా విసిరి వేయబడి, ఆత్మాభిమానం చంపుకుని, అవమాన భారంతో బతుకులు ఈడుస్తున్న పూర్వ వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జీవో నెంబర్ 41 ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,954 గ్రామ పాలన ఆఫీసర్ పోస్టులను మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రెవిన్యూ వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలన ఆఫీసర్ను నియమించడం రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని రుజువు చేస్తుందని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావుకి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ,

సి సి ఎల్ ఏ నవీన్ మిట్టల్ కి, రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి కి గరికె ఉపేంద్ర రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో 10954 గ్రామ పాలన ఆఫీసర్స్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జీ ఓ ఎంఎస్ నెంబరు 41, తేదీ22 -3 -2025 ద్వారా రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారి నియమిస్తూ హర్షించదగిన పరిణామంగా భావిస్తున్నామని గరికె ఉపేంద్ర



రావు అన్నారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో అశాస్త్రీయమైన పాలనతో ప్రభావాన్ని కోల్పోయిన రెవెన్యూ వ్యవస్థను పునర్ నిర్మాణం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా చరిత్రకు ఎక్కుతుందని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే

రెవెన్యూ శాఖను బలోపేతం చేస్తూ 70 లక్షల మంది రైతుల భూ హక్కుల పరిరక్షణ కోసం...9 లక్షల 40 వేల మంది సన్న , చిన్న కారు, హరిజన, గిరిజన బడుగు, బలహీన వర్గాల రైతుల భూ పరిరక్షణ...18లక్షల మంది రైతుల స్వల్పకాలిక భూ సమస్యల పరిష్కారంతోపాటు.. ఆభాది, గ్రామకంఠం, భూములకు కూడా హక్కులు కల్పించుట, సమగ్ర భూ సర్వే ద్వారా రెవెన్యూ రికార్డును ఆధునికరించుట....తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, జాయింట్ కలెక్టర్ల కోర్టుల ఏర్పాటు...జిల్లాకు ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు...రైతులకు ఉచిత న్యాయ సలహాదారుల ఏర్పాటు..సమస్త గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాభివృద్ధిలో, సంక్షేమ పథకాలు అమలులో... ఎన్నికల విధులలో... ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే అధికారులు రావడంతో గ్రామాలలో పటిష్టమైన రెవిన్యూ వ్యవస్థను నెలకొల్పినట్లు అవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలన సౌలభ్యం కలుగుతుందని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. గత నిరంకుశ ప్రభుత్వ పాలనలో చెట్టుకు ఒకరు పుట్టకు ఒకరుగా చెల్లాచెదురు చేసిన.... డిగ్రేట్ చేయబడి... అటానమస్ బాడీస్ లోకి నెట్టి వేయబడిన.... సర్వీస్ రూల్స్ కోల్పోయి.... పే ప్రొటెక్షన్ కోల్పోయి.... పదోన్నతులు కోల్పోయి.... సమాజంలో అవమానాలు తట్టుకోలేక వందలాదిమంది రకాల మరణం చెందిన పూర్వ వీఆర్వోల అస్తవ్యస్తమైన సర్వీస్ ను నేటి ప్రజా ప్రభుత్వం గమనించి... 6000 మంది పూర్వ విఆర్ఓ, వీఆర్ఏలను తిరిగి జీవో ఎంఎస్ నెంబర్ 41 ద్వారా అన్న నేడు తిరిగి గ్రామ పాలన ఆఫీసర్లుగా తీసుకుంటూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, గౌరవ రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి గారికి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ గారికి, రెవెన్యూ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చి రెడ్డికి, డిప్యూటీ కలెక్టర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణకి... టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రావుకి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గరిక ఉపేంద్రరావు, వి లక్ష్మి నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.



## పిడుగు పాటుతో పశువులు మృతి





నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చ్ 22

నాగల్ గిద్ద మండల పరిధిలోని కరస్ గుత్తి గోవిందా తండ గ్రామ శివరులో పిడుగు పడింది శనివారం ఉరుములు మెరుపులతో మెరుస్తూ పిడుగు పడడంతో మేక గొర్రె బర్రె మృతి చెందాయి ప్రక్కనే గల వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న పులిబాయికి తీవ్ర గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం కారస్ గుత్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు మెరుగైన చికిత్స కోసం నారాయణ ఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు పిడుగు పడిన వార్త తెలుసుకొని నాగాల్ గిద్ధ తహసీల్దార్ శివకృష్ణ , రెవెన్యూ అధికారి హన్మంతు రెడ్డిలు వెళ్ళి జరిగిన వివరాలు తెలుసుకున్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నిజామాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా,నూడ చైర్మన్ కేశ వేణు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఎంతో ప్రయత్నం చేస్తుంది.ఈరోజు కళ్యాణ లక్ష్మి 146 మంది లబ్ధిదారులకు క ఒక కోటి 46 లక్షల 16,936 రూపాయలను పంపిణీ చేస్తున్నాం.అలాగే షాదీ ముబారక్ 419 లబ్ధిదారులకు నాలుగు కోట్ల 19 లక్షల 48 వేల 604 రూపాయలు అందించాం. మొత్తం లబ్ధిదారులకు ఐదు కోట్ల 65 లక్షల 65540 రూపాయలు అందించాం.ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులలో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం పథకాలన్నీ అమలు చేస్తున్నాం. 500 కు సిలిండర్ 200 యూనిట్ల విద్యుత్ ఉచితం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఇంద్రమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ రైతు భరోసా యువతకు ఉద్యోగాలు యువ వికాసం పథకాలు అమలు చేస్తున్నాం.

## బీసీల సంక్షేమం కొరకు పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకతాటి పైకి రావాలని పిలుపు

### సామాజిక రాజకీయ ఆర్థికవిద్యాపరమైన హక్కుల సాధనకై ఎప్రిల్ లో బీసీ ప్రతినిధుల మహాసభ ఏర్పాటు..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పొలాస నరేందర్ అధ్యక్షులు రాజన్న సిరిసిల్లా జిల్లా మరియు ఉమ్మబీసీ సాధికారిత సంఘం.

బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్య ఉపాధి తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు గాను బీసీల ఐక్యత ఆవశ్యకత ఎంతైన ఉన్నదనీ అందుకు గాను బీసీల సాధికారిత కోసం బీసీలలో పెరిగిన అవగాహన ఐక్యతను ఆచరణ రూపం ధాల్చుటకు బీసీ స్వతంత్ర నిపుణులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదనీ ఆ సమయం ఆసన్నమైనందున బీసీ మేధావులు మరియు అనుభవజ్ఞులైన వివిధ కుల సంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన ఉన్నందున త్వరలో రాజకీయాలకు అతీతంగా రాజకీయ నేతలతో అనుభవజ్ఞులైన బీసీ నేతలతో సమావేశాన్ని నిర్వహించుటకు సన్నాహాలు చేయుచున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం వేములవాడలో బీసీ ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నామని నరేందర్ అన్నారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటిట కులగణన సర్వే పారదర్శకంగా సంపూర్ణంగా పటిష్ట వంతంగా శాస్త్రీయంగా జరుగక పోవడం వలన గతంలో 51 శాతం ఉన్న బీసీ జనాభ పెరుగాల్సింది పోయి 5 శాతం తగ్గించి 46 శాతం చూపడం వలన రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు ఆందోళన చేపట్టరు ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్థామని ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినారు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండ చట్ట బద్ధమైన రిజర్వేషన్లు సాదించుకోవాల్సిన అవసరం మన బీసీ సంఘాలకు ఉన్నదనీ నరేందర్ అన్నారు అంతే కాకుండా ఈ నెల 19 న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కోట్ల బడ్జెట్ లో బీసీ సంక్షేమము కొరకు బీసీలకు జనాభ ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించక పోవడం 56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.7 శాతంతో 11,405 కోట్లు కేటాయించడం వలన బీసీ వర్గాలు త్రీవ నిరాశ నిస్పృహకు లోనైనారని నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు పై సమస్యలపై బీసీ సంఘాలు ఐక్యమై మన హక్కులను సాధించు కోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైన ఉన్నదనీ ఆ సమయం ఆసన్నమైందని నరేందర్ బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

## మంత్రిని కలిసి సత్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో హుస్నాబాద్ శాసనసభ సభ్యులు బీసీ మరియు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని కలిసి ఎల్కతుర్తి మండలం ఎస్సీ బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభలో శాస్త్రీయబద్ధంగా బీసీలకు విద్య ,ఉద్యోగం,రాజకీయాలలో42% రిజర్వేషన్లు మరియు ఎస్సీలను ఏ బి సి కేటగిరీలుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ బిల్లు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపామని పేర్కొన్నారు ఎల్కతుర్తి మండల ఎస్సీ బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్ పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు గోడిశాల రాజయ్య కట్కూరి గౌతమ్ వల్లభాపూర్ అధ్యక్షులు ఇంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కేశవాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర



రమేష్ రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ జిలుగుల మాజీ సర్పంచ్ రావుల రమేష్ ఆరేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సుదర్శన్ మాజీ వార్డ్ సభ్యులు బండి సుధాకర్ శ్రీకాంత్ రెడ్డి అంబాల రాహుల్ గాంధీ రమేష్ కొమురయ్య కృష్ణారావు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అభిలాష్ దూలం ప్రభాకర్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ బీసీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని తెలిపారు.

## ప్రపంచ జల దినోత్సవం నిర్వహించిన బి సి 1 మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని పెంచికలపేట గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా ఉత్తమ పత్తి యాజమాన్య పథకం( బి సి ఐ ) నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి సి %×% మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైతులు నీటి లభ్యత ఆధారంగా వేసే పంటలను ఎంచుకోవాలని, సరైన పద్ధతిలో మైక్రో ఇరిగేషన్ పద్ధతులు సాలు విడిచి సాలు పద్ధతిలో అవలంబించడం వల్ల మంచి దిగుబడులు సాధించడమే కాకుండా వాతావరణ మార్పులకు తట్టుకోవడానికి అనువైన పద్ధతులను నిర్మించిన వాళ్ళం అవుతామని తెలపడం జరిగింది.రైతులు తప్పకుండా సహజ ఆవాసాలను,ముఖ్యం గా నీటి ఆవరణ వ్యవస్థలను సంరక్షించు కోవాలని తెలపడం జరిగుంది.రైతులు తమ పంటక్షేత్రాలలో విచక్షణారహితంగా వినియోగించే రసాయన ఎరువులు,పురుగు ముందులు మరియు ఉయోగించిన ఖాళీ పురుగు మందు డబ్బాలను నీటి ఆవరణ వ్యవస్థలలో వదిలి వేయడం వల్ల ఆ వ్యవసాయ క్షేత్రంలోని వ్యవసాయ నీటి వనరులు కలుషితం కావడమే కాకుండా,ఆ కలుషితాలు వర్షపు నీటి ద్వారా గ్రామంలోని చెరువు నీటి ఆవరణ వ్యవస్థలోకి చేరి, చెరువు నీటి ఆవరణ వ్యవస్థని,దానిలో నివసించే జలచరాలను నిర్వీర్యం




చేస్తున్నాయని,వీటితో పాటుగా ఆ నీటిని త్రాగే పశువులు కూడా హానికి గురిఅయ్యే అవకాశం ఉందని తెలపడం జరిగింది.రైతులు వ్యవసాయ వ్యర్తాలే కాకుండా అధికంగా ప్లాస్టిక్ వినియోగించడం కూడా అనర్థాలకి కారణం అవుతుందని తెలపడం జరిగింది. రైతులు ముఖ్యంగా వాతావరణ మార్పులను గమనిస్తూ నీటి వనరుల ఉత్పాదకతను పెంపొందించడానికి ఫార్మ్ పాండ్స్,సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు పాటించాలని,నీటి సంరక్షణ పద్ధతులు చేపట్టకపోతే భవిష్యత్ తరాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ క్షేత్ర సహాయకులు రావుల లత అక్కినపల్లి మౌనిక పెంచికలపేట గ్రామ రైతులు మహిళలు పాల్గొనడం జరిగింది.

## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 91 మందిలో 50 మందికి జరిమానా 41 మందికి జైలు శిక్షలు జరిమానాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా తప్పదు తస్మాత్ జాగ్రత్త.

వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 91మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 50 మంది మందుబాబులకు జరిమాన 41 మందికి జైలు శిక్షలు (ఇద్దరికి 07 రోజులు జైలు శిక్ష,07 గురికి మూడు రోజులు జైలు శిక్ష,05 గురికి ఐదు రోజులు జైలు శిక్ష,27 మందికి రెండు రోజుల జైలు శిక్ష మొత్తంగా (1,99,600/-రూపాయల) జరిమానా విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ



ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని ట్రాఫిక్ రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్‌కు ఆహ్వానం




నీలగిరి వార్త సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మార్చ్,22

మనూరు మండలం, కమలాపూర్ గ్రామంలో ఈ నెల 27వ తేదీ గురువారం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్‌ను ఆహ్వానం పలికి, ఆహ్వాన పత్రాలను అందజేసిన భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారాం.ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయడానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లు అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో గత కొన్ని రోజుల కిందట సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరి ఫోన్లను, సి ఈ ఐ ఆర్ ద్వారా ట్రేస్ చేసి వారి యొక్క సెల్ ఫోన్ లను సీఐ చంద్రశేఖర్ రెడ్డి అప్పగించడం జరిగింది..

## వైద్యులపై చర్యలు తీసుకోవాలి మీడియా సమావేశంలో బాధితులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

చిట్యాల గ్రామానికి చెందిన పులి సప్న, ప్రభాకర్ కామారెడ్డి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ 2022 సంవత్సరంలో కామారెడ్డి ప్రభుత్వ ఆస్పటల్లో డెలివరీ చేశారని, ఆపరేషన్ చేసిన తర్వాత వైద్యులు కుట్లు సరిగా వేయకపోవడంతో గత సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ,గత నవంబర్ నెలలో సూరారం వద్ద ఒక ప్రైవేట్ హాస్పిటల్లో మళ్లీ ఆపరేషన్ చేసుకోవడం జరిగిందని, అట్టి విషయాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా, ఆపరేషన్ చేసిన వైద్యుల పేర్లు, వారి ఐడి నెంబర్ ఇవ్వాలని చెప్పడం జరిగిందని, అప్పుడున్న సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని అడగడం జరిగిందని, ఇప్పటికి కూడా ఇవ్వలేదని ఒక పత్రికకు మేము డబ్బులు డిమాండ్ చేస్తున్నారని చెప్పడం చాలా బాధాకరమని, ఒకవేళ మేము డబ్బులు డిమాండ్ చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని, అడిగిన సమాచారం ఇవ్వమంటే గత నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వడం లేదని, ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టరు గారీ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే కన్స్యూమర్ కోర్టుకు వెళ్తామని తెలిపారు.

## మహిళ సమాఖ్య సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధారి మండల మహిళ సమాఖ్య సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాద్యమాల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు(మోసాలు), బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం అంశాల పై సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామాజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది. విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండా చదువు పై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు



ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదును సైబర్ మోసగాళ్ళు తస్కరించే అవకాశాలు ఉన్నాయి. సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. సైబర్ నేరం వల్ల మోసపోయాను అని తెలిస్తే వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయడం లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో కూడా పిర్యాదు చేయవచ్చు. వెంటనే పిర్యాదు చేయడం వల్ల పోయిన డబ్బును తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మనిషికి ఆరోగ్యం చాల ముఖ్యమైనది మొదటిది శారీరక, రెండవది మానసిక ఆరోగ్యం, మూడవది సామాజిక ఆరోగ్యం శరీరంలో అవయవాలు అన్ని సక్రమంగా వాటి పని అవి చేసుకుంటూ ఉంటే శారీరకంగా ఆరోగ్యంగా, కానీ మానసికంగా ఆరోగ్యంగా ఉన్నది కొలమానం ఒత్తిడి లేకుండా, చిన్న చిన్న విషయాలకు కోపగించుకోవడం, పని భారం మరియు పని చేస్తున్న సమయంలో సమయానికి పని కాకుంటే అధికారులు కొప్పడతారని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి ఒంటరిగా ఉండడం, విద్యార్థులు చదువులో వెనకబడటం, పరీక్షల్లో తప్పడం ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు చేయడం మానసికంగా ఆరోగ్యంగా లేని కారణంగా ఇలాంటివి ఉన్నప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలి లేదా టెలి మానస్ సేవలు ఉచిత కాల్ సదుపాయం 14416, సామాజిక ఆరోగ్యం ఇరుగు పొరుగు వారు ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తే మనం కూడా అలానే జీవిస్తాము అని తెలిపారు. ఎపీఎం కె గంగరాజు మాట్లాడుతూ మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింసలను వేదింపులను ఆపడం ప్రతీ ఒక్కరి భాధ్యత అని సమాజం లో ఇలాంటివి జరిగితే ముక్త కంఠం తో వ్యతిరేకించాలని మహిళలపై వేదింపులకు గురి అయితే 181 కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప రాణి, సంస్థ ప్రతినిదులు కరుణ,మహేందర్ వివిధ గ్రామాల అధ్యక్షులు, సి సిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీటు బ్రెడ్ పంపిణీ



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 22

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలోఉన్న ఇందిరాఅనాధవృద్ధాశ్రమంలో, మొగలాయికోట గ్రామానికి చెందిన సింగారెడ్డి మోహన్ కుమార్ రెడ్డి, వాచేపల్లి భవ్యరెడ్డి, పుట్టినరోజు సందర్భంగా,వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీటు, బ్రెడ్,పంపిణీ చేశారు, ఈసందర్భంగా ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, మాట్లాడుతూ,మాపిల్లల పుట్టినరోజు వేడుకలుఆశ్రమంలో ఉన్నఅనాధలు,వృద్ధులు,మానసిక వికలాంగులమధ్య పుట్టినరోజు వేడుకలుజరుపుకోవడంచాలా సంతోషంగా ఉందనిఅన్నారు. ఇంకాదాతలు ముందుకు వచ్చి ఆశ్రమానికిఅండగానిలవాలని ఎవరికితోచిన విధంగావారు దాతృత్వంతో ముందుకువచ్చి సహాయసహకారాలు అందించాలని కోరారు, ఈకార్యక్రమంలోఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ,కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కు వద్ద మార్చి 25న జి.పి కార్మికుల మహాధర్నాను జయప్రదంచేయండి

### గ్రామపంచాయతీకార్మికులు మహాధర్నాకుపోవుటకు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్‌కు పర్మిషన్ కోరకు లెటర్ ఇస్తున్న సిఐటియు నాయకులు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 22

మునగాల:గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం పిలుపు మేరకు ఈ నెల 25న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ వద్ద జరుగు మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం జిపి కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలోజరుగు మహాధర్నాకు పోవుటకు పర్మిషన్ లెటర్ ఇవ్వడం జరిగినది. ఈసందర్భంగా సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్ సమావేశ%శీ% జరుగుతున్న సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలు పెంచాలని,పెండింగ్ లో ఉన్న వేతనాలను ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,పాతకేటగిరీల న్నింటిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరినారు,ఈకార్యక్రమంలో జిపి జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ,మండలఅధ్యక్షులు ఎల్ నాగార్జున, ఎం ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను సన్మానించిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి, మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్)రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించారు.ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యాన చెన్నైలో "జేఏసీ ఫర్ ఫేర్ డీలిమిటేషన్"పేరుతో శనివారం సమావేశం జరిగింది.నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ అఖిల పక్ష సమావేశం ఏర్పాటైంది.ఐటీసీ గ్రాండ్ చోళా హెూటల్ లో జరిగిన ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా స్టాలిన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు. స్టాలిన్ వెంట ఆయన కుమారుడు,ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, ఎంపీలు దయానిధి మారన్,కనుమొళి తదితర ప్రముఖులు ఉన్నారు.

# అన్నదానమునకు విరాళం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి శనివారం నాడు ఓ భక్తులు పదివేల రూపాయలు విరాళంగా అందించారు. ఆలయ ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, బిందు సాయి వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్డు యాత్ర నీటి సంరక్షణ పై అవగాహన



దేవరకొండ నీలగిరి వార్త

భూమి పరిరక్షణ నీటి సంరక్షణతో పాటు ప్రస్తుత పరిస్థితులను అధ్యయనం చేస్తూ వరద కట్టలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని ఎక్కడికక్కడ నీటిని నిలువ చేసుకుంటూ భూగర్భ జలాలను పెంపొందించుకునేందుకు గ్రామీణ ప్రాంతాలలో వాటర్ షెడ్ యాత్ర ఉపయోగపడుతుందని డిఆర్‌డిఓ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామంలో వాటర్ షెడ్డు యాత్ర అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో వాటర్ షెడ్డు వాహనంతో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే పాటలతో చైతన్య పరచారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దేవరకొండ ఎంపీడీవో డానియల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గింజ నీటి నుండి భూమిలోనుండి వస్తాయని వాటర్ షెడ్ ద్వారా జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నట్లయితే మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు. వాటర్ షెడ్ పై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన వికృత పోటీలు నిర్వహించి విజేత లేని వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



దేవరకొండ ఎంపీడీవో డానియల్ ,ఏపీ డి సరస్వతి , మిర్యాలగూడ క్లస్టర్ ఏ పీ డి శారద ,బాలకృష్ణ, టెక్నికల్ ఆఫీసర్ పరమేష్ నాయక్ ,ఏపీవో నాగార్జున, ఏపీడీ అనిత ,ఏపిఎం జయప్రసాద్, వాటర్ షెడ్ మాజీ చైర్మన్ జైహింద్ రెడ్డి, వాటర్ షెడ్ కమిటీ సభ్యులు ఆర్టికల్చర్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు మత్స్యశాఖ అధికారులు పర్యావరణ శాఖ అధికారులు సిసిఎస్ గోలి శీను, దశరథం ,వివో ఎస్. వసంత, కార్యదర్శి లాలమ్మ, రాధా, ముదిగొండ మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నార్య నాయక్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నర్ర బాలు ,మాజీ సర్పంచ్ రేపాని ఇదయ్య ,నేనావత్ శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకానికి పరిమితమైన అభివృద్ధి కార్యక్రమాలు

### అభివృద్ధికి ఆమడ దూరంలో శ్రీ వినాయక కాలనీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

43 వ డివిజన్ లో శ్రీ వినాయక కాలనీలో రోడ్లు డ్రైన్లు లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు. శ్రీ వినాయక కాలనీ ఏర్పడి దశాబ్ద కాలం దాటినప్పటికీ కూడా కనీస మౌలిక వసతలు లేకుండా ఇబ్బంది పడుతున్నారు. కాలనీ ఏర్పడిన సమయంలో నగరపాలక సంస్థ వారు ఈ కాలనీవాసుల నుండి అభివృద్ధి కనీస మౌలిక వసతులకు కూడా డబ్బులు వసూలు చేసి మరీ అనుమతులు ఇచ్చారు అయినప్పటికీ కూడా దశాబ్ద కాలం గడిచినప్పటి కూడా ఇలాంటి మౌలిక సదుపాయాలు కలిగించడంలో వైఫల్యం చెందారు. ఈ విషయం పై ప్రస్తుతం ఎమ్మెల్యే అయినా కె ఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా డిసెంబర్ 4 2024 అభివృద్ధి కార్యక్రమాలకు అంతర్గ రోడ్లు సీసీ డ్రైనేజీలు కోసం 45 లక్షల రూపాయల అభివృద్ధి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కానీ నేటి వరకు ఈ పనులలో ఒక రాయి వేసిన పాపాన పోలేదు. ఈ విషయంపై స్థానిక కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా ఎలాంటి స్పందించలేదు. 43వ డివిజన్ కు చెందిన మరో కాలనీలు అయినా టీచర్స్ కాలనీ, గణేష్ నగర్ లో ఆరు నెలల కిందనే శంకుస్థాపన చేసిన పనులు చేసిన పనులు పూర్తి కావస్తున్న. సంవత్సరాలు గడుస్తున్న శ్రీ వినాయక కాలనీ పనులు





జరగకపోవడంతో రానున్న వర్షాకాలంలో తమ పరిస్థితి ఏందని చినుకు పడితే కాలనీ రోడ్లలు జలమయం డ్రైనేజీ లేక నీరు నిలవడం దుర్గంధంతో కాలనీ జీవనం సాగించాల్సి పరిస్థితి గుర్తుకొస్తేనే కాలనీవాసుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని ఆందోళనకు అవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ నగర పాలక కమీషనర్ కలుగజేసుకొని తమ కాలనీల అందరిగా సిసి డ్రైనేజీలు రోడ్లు వెంటనే పనులు పూర్తి చేయాలని శ్రీ వినాయక కాలనీ అధ్యక్షుడు పొలుసాని సుభాష్ రావు కాలనీ తరఫున అధికారులు నాయకులు స్పందించాలి వేడుకుంటున్నారు.

# నీటి పొదుపు పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవజాతి మనుగడ

### డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్, కోడిమాల శ్రీనివాసరావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

32వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఏ వి వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీటి పొదుపు వనరుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వాలంటీలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవాళి మనుగడకు నీరు ఎంతో ముఖ్యమని దీన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగ్ తదితర వాటితో హిమనినాదాలు లోని మంచు కరిగి నదుల ద్వారా సముద్రాలో కలిసి సముద్రమట్టాలు పెరిగి తీర ప్రాంతాలకు ముప్పు మరియు ఎక్కువ కరడం వల్ల సరస్సులు నిండి విపత్తులు (కేదారినాథ్ వరదలు వంటివి ) సంభవిస్తాయని ఇలాగే కొనసాగితే జీవనదులు కాస్త కాలానుగుణంగా నదులుగా మారి నీటి ఎద్దడి తీవ్ర అవుతుందని కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మరియు నీటిని పొదుపు చేయాలని అన్నారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వంలో (ప్రపంచం)లో మనకు లభిస్తున్న త్రాగునీరు /ఉపయోగకరమైన నీరు మూడు శాతం మాత్రమే అందులో 2.97 హిమానినదా




లలోనే నిక్షిప్తమై ఉందని ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ తదితర పర్యావరణ మార్పులతో హిమనీనాదాలు కరుగుతున్నాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని "హిమనినదాల సంరక్షణ "అనే అంశాన్ని తీసుకొని వాటిని పరిరక్షించుకోవాలి బాధ్యతపై ప్రపంచ దేశాలు కృషి చేస్తాయని "జలభద్రతతోనే మన భవిష్యత్తు సురక్షితమని "కావున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో, ప్రాంతాలలో నీటి పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కలిగించి భవిష్యత్ తరాలకు మంచినీటి అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్తలు విజయరావు, సర్వేశం, రాజు ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటీర్లు ఫయాజ్, ప్రమోద్, దేవిశ్రీప్రసాద్, వెంకటరమణ, అఖిల్, హరిణి, మన్విత, నవ్య మిన్ను, సిద్ధూ, చిరంజీవి ,సాయి హర్షిత్ ,రాజ్ కుమార్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం




### క్షయ వ్యాధి లక్షణములు జాగ్రత్తల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

### రైల్వే వైద్య అధికారి డాక్టర్ ధీరజ్ కుమార్

కాజీపేట నీలగిరి వార్త.

మార్చి 24, ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కాజీపేట్ లోని డీజిల్ లోకో షెడ్ లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. లోకో షెడ్ లో పని చేస్తున్న దాదాపు 400 మంది సిబ్బంది ఈ సదస్సుకు హాజరు అయ్యారు. ఈ సదస్సులో టిబి నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీమతి హిమబిందు గారు మాట్లాడుతూ టిబి రహిత సమాజ%శీ% కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇందు కోసం ప్రతి ఒక్కరు క్షయ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎవరికైనా రెండు వారాల కు మించి దగ్గు, జ్వరం రావడం, ఆకలి మందగించడం బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పట్టణ ఆరోగ్య కేంద్ర%శీ% కు వెళ్ళి తెమడ పరీక్ష చేయించుకోవాలని, ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు నిక్షయ్ పోషణ యోజన ద్వారా మంచి పోషకాహారం తీసుకోవడానికి పోషణార్థం ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలలు వారి యొక్క బ్యాంకు ఖాతాలోనే నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా మందులు వాడినట్లైతే పూర్తిగా నయం అవుతుందన్నారు.
కార్యక్రమంలో రైల్వే వైద్య అధికారి డాక్టర్ ధీరజ్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సదస్సులో సీనియర్ %ఆవీజు% డీజిల్‌లోకో షెడ్ శ్రీ %చీఎ% వెంకట కుమార్, డాక్టర్ ధీరజ్ కుమార్, సోమిడి వైద్య అధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, జిల్లా క్షయ వ్యాధి సమన్వయ అధికారి సుష్మ , టీబి కోఆర్డినేటర్ పి కిరణ్ కుమార్ మరియు %ఉూూవీ% డి నగేష్ ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ విజయ్ టీబి %నఎ% లు సునీత, అంజమ్మ, సిఓ జ్యోతి పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శాలివాహన జయంతి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శనివారం శాలివాహన జయంతి సందర్భంగా పురుష్ కుమ్మర సంఘం కమ్యూనిటీ హాల్లో శాలివాహన జయంతి జరుపుకోవడం జరిగింది శాలివాహన చక్రవర్తి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశాన్ని పాలించిన మొట్టమొదటి వాడు ఇతను కుమ్మరి కులంలో కొట్టడం కుమ్మరి కులానికి గర్వకారణం ఈయన జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో ఉరుసు కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి ప్రజాపతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవు నూరి బాయికాడి కుమార్ స్వామి గౌరవ అధ్యక్షుడు ఆవునూరి నాగరాజు కందికొండ కుమార్ స్వామి ఆవునూరు చిరంజీవి చెల్పూర్ రాజు కుమ్మరి పెద్దలు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

వరంగల్ సిటీ నీలగిరి వార్త.




అంతరాష్ట్ర బ్యాటరీ దొంగను పట్టుకున్న మటువాడ పోలీస్ సిబ్బంది పస్తం ఐలుకుమార్ నివాసం బాలాజీ నగర్‌కు చెందిన వ్యక్తి గతకొద్ది రోజులుగా మట్వాడా పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎంజీఎం హాస్పిటల్ నందు ఆటోలకు సంబంధించిన బ్యాటరీలు టైర్స్ దొంగతనానికి పాల్పడుతున్నాడు. ఇట్టి సమాచారం అందుకున్న మట్వాడా పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బంది అయిన ఎస్సై లచ్చయ్య సిబ్బంది కలిసి అత్యంత చాకచక్యంగ అట్టి దొంగను శనివారం ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో పట్టుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ దొంగను పట్టుకున్న క్రై%శీ% సిబ్బంది అయిన %బూ×% లచయ్య మరియు హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్ హరికాంత్, మీర్ మొహమ్మద్ అలీ,రాజేష్ నాగేశ్వరరావులను మట్వాడ %ూబూ% నందిరామ్ నాయక్ , %జ×% గోపి గ అభినందించారు.

# అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామీకం

### అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఏఐఎస్ఎఫ్ మహమ్మద్ యూనుస్ జనగాం జిల్లా కన్వినర్

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి నుండి ఎట్లాంటి కార్యక్రమం పిలుపులేకున్నా జనగాం జిల్లా కేంద్రంలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అర్ధరాత్రి ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేయడం అప్రజస్వామికం ఈ అరెస్టును ఏఐఎస్ఎఫ్ జనగాం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నది. ఇలా ఇలాంటి పిలుపులు కార్యక్రమాలు లేనప్పుడు సమాచార లోపంతో అక్రమ అరెస్టులు చేయడం చాలా దుర్మార్గం దీనివల్ల వ్యక్తుల వ్యక్తిగత పనులు, సంఘ కార్యక్రమాలు, అడ్డుకున్నట్లే ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంగనేనని భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రైవేట్ ,కార్పొరేట్ శక్తులను పెంచి పోషించి ఇదేవిధంగా అరెస్టులపర్వం కొనసాగిస్తే గత ప్రభుత్వానికి ఏ గది పట్టిందో భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని విద్యారంగ సమస్యల పరిష్కరించి విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలని. అరెస్టు చేసిన నాయకులను బెషరతుగా విడుదల చేయాలని ఒక ప్రకటనలో ఏఐఎస్ఎఫ్ జనగాం జిల్లా కకన్వినర్ మహమ్మద్ యూనుస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# శ్రీరామ నవమి వేడుకలకు రండి



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 22

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఫైనాన్స్ స్పెషల్ సీఎస్ రామ కృష్ణ రావులకు ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, భద్రాచలం ఈ ఓ రమాదేవి, వేద పండితుల ఆహ్వానం.అసెంబ్లీ లాబీ లో కలిసి ఇన్విటేషన్ అందుచేత. పలువురు మంత్రులు ను కలిసి ఇన్విటేషన్ ఇవ్వనున్న అధికారులు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

వచ్చేనెల 06 మరియు 07వ తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు అధికారులతో సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం నాడు సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో భద్రాచలంలో స్వచ్ఛంద సంస్థలు మరియు అధికారులతో భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున భక్తులు ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా స్వామివారి కళ్యాణం తిలకించడానికి తప్పకుండా కుటుంబ సభ్యులతో వస్తారని అందుకు ఆర్డబ్ల్యూఎస్ మరియు మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన మంచినీరు మజ్జిగ పాకెట్లు సరఫరా చేస్తున్నారని అందుకు స్వచ్ఛంద సంస్థలు మీరు ఈ అధికారులకు సహకరించి మీ సంస్థ ద్వారా వాటర్ పాకెట్లు మజ్జిగ పాకెట్లు భక్తులందరికీ అందే విధంగా చూడాలని ఏ ఒక్క భక్తుడు అసౌకర్యాన్ని గురికాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉన్నందున ఎక్కువ శాతం మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా వాలంటీర్స్ ని నియమించి అందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన అన్నారు. భక్తులు కళ్యాణం తిలకించేటప్పుడు తప్పనిసరిగా సెక్టార్లలో కూడా మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు అందేలా సంబంధిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు సరఫరా చేసే వాలంటీర్లకు ప్రతి సెక్టార్ కు వెళ్లడానికి గుర్తింపు కార్డులు అందిస్తామని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భక్తులకు మన ఇంటి మనసులు లెక్క భావించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, విజయలక్ష్మి, దామోదర్ రావు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలగానే మిగిలిపోతున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జీవితాలు




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

25 సంవత్సరాలుగా ఎదురు చూపులు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో 2000 సంవత్సరం నాటి నుండి కేంద్ర ప్రభుత్వము 60 కేంద్రము శాతం రాష్ట్ర ప్రభుత్వం 40శాతం రాష్ట్రాలు కలిపి 100% నిధులతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను నడిపిస్తున్న ప్రభుత్వాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులను దేశవ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ద్వారా వివిధ భాగాలలో ఉద్యోగులను నియమించింది నాటి నుండి నేటి వరకు అరాకొర వేతనాలతోనే కుటుంబాలను నడిపించుకుని నడిపించుకోలేక నేటి వరకు ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు కానీ మనకు స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రాజకీయ పార్టీలు ప్రభుత్వ పరిపాలన కొనసాగించినప్పటికీ ఆనాటి నుండి నేటి వరకు ఏ ఒక్క ప్రభుత్వం అధికార రాజ్యం ఏలినప్పటికీ కనీస వేతనాల చట్టం ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వాలు నేటి వరకు అమలు చేయలేక పోయినాయి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ అని ముద్దు పేరు పెట్టిన ప్రభుత్వాలు వారి తోటి చాలా సంవత్సరాలు వెట్టిచాకిరి చేపించుకున్నారే తప్ప వారిని మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా నేటి వరకు గుర్తించలేని పరిస్థితి అధికారంలోకి వచ్చిన ఏ ఒక్క రాజకీయ ప్రభుత్వం కానీ కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ కాకపోగా మొన్న అధికారంలో ఉండి పోయిన బీఆర్ఎస్ పార్టీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మాటే ఉండదు అందరూ ప్రభుత్వ ఉద్యోగులుగానే ఉంటారు అని చెప్పిన కేసీఆర్ 10 సంవత్సరాల కాల పరిధిలో అనేక మార్పులు ఇంటికొక ఉద్యోగం అని , మూడు ఎకరాల భూమి అని, నరేంద్ర మోడీ బహిరంగ సభలలో అచ్చయ్య దీని ఆయేగా అని ప్రగల్బలికిన నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ సమస్య దేశంలో ఉండదని కార్మికులు యధాయచ్ఛగా పని చేసుకోవచ్చని సంతోషంగా బ్రతకగలరని చెప్పినా మోడీ ఇప్పుడు కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడలను కంపెనీ యజమానులకు ఆదాని అంబానీలకు నల్ల కుబేరులకు నరేంద్ర మోడీ వత్తాసు పలకడం మానుకోవాలని తిరిగి యధావిధిగా 44 చట్టాలను పునరుద్ధించాలని అలాగే నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరనీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను ఇతర రాష్ట్రాలలో రెగ్యులరైజ్ చేశారు. రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్రాలు ఐదు రాష్ట్రాల మణిపూర్, పంజాబ్ , హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ లో ఉద్యోగులందరినీ కూడా రెగ్యులరైజేషన్ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ముస్లిం కరస్పాండెంట్లకు ఇఫ్తార్ విందు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వడుప్సా (ట్రస్మా) వరంగల్ జోన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని స్పందన హైస్కూల్ లో శనివారం సాయంత్రం ప్రైవేట్ పాఠశాలల ముస్లిం కరస్పాండెంట్లకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీ మణులు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని, చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి ఇఫ్తార్ విందుల వలన సోదర భావం పెంపొంది ఐకమత్యం ఏర్పడుతుందని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, కోశాధికారి రామ్మూర్తి, సలహాదారు రవి, జాయింట్ సెక్రటరీ అశోక్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ నర్సయ్య, వరంగల్ జోన్ అధ్యక్షుడు కనకయ్య, ప్రధాన కార్యదర్శి విలియం, కోశాధికారి సుధీర్, ముఖ్య సలహాదారు సుధాకర్, ముస్లీం కరస్పాండెంట్లు నజీరుద్దీన్, ఉస్మాన్ అలీ, ఖలీల్, ఇనాయత్, సమీర్, గౌస్, ఖయ్యూం, ముంతాజ్, మన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు చైన్‌స్నాచర్లతో పాటు ఒక దొంగను అరెస్టు చేసిన పోలీసులు

### 4 లక్షల 90 వేల విలువగల 77,750 బంగారం, ఎనిమిది లక్షల నగదు, ఒక ఆటో , ద్విచక్రవాహనం,2 రెండు సెల్ ఫోన్లు స్వాధీనం






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చైన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసుల అరెస్టు చేశారు. ఈ మూడు సంఘటనల్లో పోలీసులు సుమారు 4లక్షల 90వేల రూపాయల విలువగల, 77.750గ్రాముల బంగారం తో పాటు ఎనిమిది లక్షల పది వేల నగదు,ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టులకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వివరాలు ఈ కేసు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు వరంగల్ కోట చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చైన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తారీకున హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కొని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సిసిఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడుని పోలీసులు ఈ రోజు ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మట్టెవాడ,ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. నిందితుడి నుండి సిసిఎస్ పోలీసులు సుమారు 4లక్షల 75వేల రూపాయల విలువ గల బంగారం, పది వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో జరిగిన చోరీకి సంబంధించి వివరాలు

పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కార్తీక్ (35), కర్నాటక రాష్ట్రం, ప్రస్తుతం వనస్థలి పురం నివాసం వుంటున్నాడు. నిందితుడు గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌కు హెూటళ్ళ వ్యాపారం నిర్వహించే చెందిన స్వాతి కిరణ్ వద్ద కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు నిండితుడు జల్సాలకు అలవాటు పడ్డాడు. సులభంగా సంపాదించాలనుకున్న నిందితడు ఆవకాశం కోసం ఎదురు చూసాడు. ఇంటలో కారు యాజమాని తన వ్యాపార భాగస్వామి గూడమల్ల వినయ్‌కుమార్ కలిసి కారులో ఈ నెల 18వ తేదిన కాజీపేటకు చేరుకోని ఇక్కడే హెూటల్ వ్యాపారం లావాదేవీల సంబంధించి 8లక్షల డబ్బు బ్యాగును తీసుకున్న బాధితుడు వినయ్‌కుమార్ డబ్బు బ్యాగును తాను ప్రయాణిస్తున్న కారులో వెనుక భాగంలో భద్రపర్చాడు. సూమారు రాత్రి 9గంటలకు భీమారంలో ఒక హెూటల్‌లో రూం సేదతీరిన వ్యాపారస్తులు నిందితుడ్కెన కారు డ్రైవర్ భోజనానికి వెళ్ళుతున్నట్లు వెళ్ళి కారులో వ్యాపారస్తులు భద్రపర్చిన ఎనిమిది లక్షల రూపాయల బ్యాగ్‌ను దొంగలించి అక్కడి నుండి పారిపోయినాడు. ఈ సంఘటనపై వ్యాపాస్తులు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కేయూసి ఇన్స్ స్పెక్టర్ రవికుమార్. టెక్నాలజీని వినియోగించుకోని ఈ రోజు ఉదయం హైదరాబాద్ వనస్థలిపురంలో నిందితుడుని అరెస్టు చేసిన అతని వద్ద వున్న 8లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పై మూడు సంఘటనల్లో నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి జనార్ధన్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,ఏసిపిలు మధుసూదన్,దేవేందర్ రెడ్డి,నందిరాంనాయక్, తిరమల్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ,సతీష్,రవికుమార్,సుధాకర్ రెడ్డి ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు సిసిఎస్, టాస్క్‌ఫోర్స్, హన్మకొండ, మట్వాడా కాజీపేట పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అమాయక వ్యవసాయ దారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా లిఅరెస్టు అరెస్టు చేయగా ఒక పరారీలో వుండగా, మరోకరు ప్రస్తుతం జ్కెలులో వున్నారు.నిందితుల నుండి పోలీసులు వీరి నుండి సుమారు 78లక్షల 63వేల రూపాయల విలువ గల గడువు తీరున మరియు నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు, ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు: 1. ఇరుకుల్ల వేదప్రకాశ్ 53, మట్టెవాడ వరంగల్. 2 మహ్మద్ సిద్ధిక్ ఆలీ 46, లక్ష్మీ పురం, వరంగల్. 3. నూక రాజేష్ ఆలియాస్ రాజు 40, సుల్తాన్‌బాద్,పెద్దపల్లి జిల్లా. 4. యల్లం సదాశివుడు 57, కరీంనగర్. 5. యం.డి రఫీక్ 50, గొవిందరావుపేట, ములుగు జిల్లా. 6. ఆళ్లచేరువు శేఖర్ (37),మదుగు,ప్రకాశం జిల్లా.ఆ.ప్ర. 7. పొదిళ్ళ సాంబయ్య (55), దుగ్గొండి,వరంగల్ జిల్లా. 8. విష్ణు వర్ధన్ ప్రస్తుతం పరారీలో వున్నాడు. 9. ముద్దగుల ఆదిత్య 32, హైదరాబాద్ ప్రస్తుతం జ్కెలులో వున్నాడు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ.పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మట్టెవాడ పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్,రాజేష్,సదాశివుడులను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం పోలీసులు నిందితులను విచారించగా. ప్రధాన నిందితుడ్కెన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో నిందితుడు స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగోలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితుల్కెన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జ్కెలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీల్కెన దనూక, టాటా,రైల్స్, బెయర్,అడ్మాతో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విర్రయించాడు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించేవారు. పోలీ సులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్యలు గతంలోను పలు కేసుల్లో నిందితులుగా వున్నారు.

ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్‌ల గౌడోల్లపై టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్ళు, కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ వ్యవహారాంలో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమర్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## గొర్రెల షెడ్‌ను కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





### బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గొర్రెల షెడ్‌ను అతి దారుణంగా కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని భాధితునికి నష్టపరిహారం ఇవ్వాలె బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు భాధితులను పరామర్శించి మాట్లాడారు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ చింతల్ గ్రౌండ్ ప్రాంతంలో నిన్న రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు అక్కడే ఉన్నటువంటి గొర్రెల షెడ్డును అతి కిరాతకంగా కాల్చి వేయడం జరిగింది, దానిలో సుమారుగా 400 పైచిలుకు గొర్రెలు కాలి బూడిద అయినాయి, సంఘటన స్థలాన్ని చేరుకొని అగ్నికి ఆహుదైన గొర్రెల షెడ్డును పరిశీలించి, బాధితులను పరామర్శించి ఈ సంఘటన వెనుక ఎవరున్నారు వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వం వీరికి అండగా నిలవాలని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ ఎలాబోయిన చంద్రమోహన్ డివిజన్అ ధ్యక్షులు అంకాల జనార్ధన్ బిజెపి నాయకులు ఇనుముల అరుణ్ అమర్ గౌడ్ వేల్పుల నందు తాళ్లపల్లి రమేష్ ప్రసాద్ రాజు షాయబ్ షేక్ స్థానిక నాయకులు కొప్పుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా గొంతుక - తాత మధుసూదన్



ఖమ్మం ప్రతినిధి నీలగిరి వార్త మార్చి 22.

ఖమ్మం. తెలంగాణ శాసనమండలిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రజా సమస్యలను ప్రస్తావించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కృష్ణారం ప్రాంతంలోసింగరేణి ఓపెన్ కాస్ట్ తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యంలో కలిగే లోపాన్ని ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సీతారామ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంలో బీఆర్ఎస్‌ప్రభుత్వంపాత్రనుగుర్తు చేశారు.

**ప్రధాన సమస్యలపై ప్రశ్నించిన మధుసూదన్.**

ఖమ్మం-సూర్యాపేట-హైదరాబాద్ నేషనల్ హైవే పై అక్రమ ఆక్రమణలు, వ్యర్థాల విసర్జనపై సమగ్ర విచారణ చేపట్టాలని తాత మధుసూదన్ డిమాండ్ చేశారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గణాంకాల గారడీ మాత్రమేనని, ఖర్చులు తక్కువగా ఉండటమే దీనికి నిదర్శనమని విమర్శించారు. శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ, 42% రిజర్వేషన్, స్థానిక ఉద్యోగాల్లో రిజర్వేషన్ బిల్లులను బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. అయితే బడ్జెట్‌పై వివరణ కోరే సందర్భంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల పట్ల మండలి స్పీకర్ వివక్ష చూపడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

**రైతుల సమస్యలపై గళమెత్తిన తాత మధుసూదన్**

రైతాంగ సమస్యలపై చర్చించేందుకు వాయిదా తీర్మానం కోరినా, స్పీకర్ అనుమతి నిరాకరించడాన్ని తాత మధుసూదన్ దురదృష్టకరంగా అభివర్ణించారు. మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విపరీతంగా పెరుగుతున్న అప్పులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎత్తిచూపారు. మిగిలిన మూడున్నర ఏళ్లలో ఇంకా ఎంత అప్పు చేస్తుందో చెప్పాలంటూ ప్రశ్నించారు.

**ఖమ్మం రానున్న తాత మధుసూదన్.**

శాసనమండలి సమావేశాలు మార్చి 26, 27 తేదీల్లో తిరిగి జరుగనున్న నేపథ్యంలో తాత మధుసూదన్ ఆదివారం (24-03-2025) ఖమ్మం రానున్నారు. జిల్లా నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఖమ్మంలో కార్యకర్తలతో భేటీ అయి తదుపరి కార్యాచరణపై చర్చించనున్నారు.

**ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ నేతలు.**

శాసనసభలో హరీష్ రావు, మండలిలో కవిత, తాత మధుసూదన్ కలిసి ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ, ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టారని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రజల తరఫున శాసనమండలిలో తన గళాన్ని వినిపించిన తాత మధుసూదన్‌కు బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.- బంకా మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు.

## రేపు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం నీలగిరి లగిరి వార్త బ్యూరో మార్చి 22

- గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల ప్రాంతాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 23వ తేదీన ఆదివారం (రేపు) ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30గంటలకు గుర్రాలపాడు, 11.00గంటలకు వెంకటగిరి, 11.30గంటలకు గుదిమళ్ల ప్రాంతాల్లో జరిగే బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు భద్రాచలం పర్యటించనున్న మంత్రి పొంగులేటి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్రూమ్ ఇల్లు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి దీనికి సంబంధించి ఏర్పాట్లు పరిశీలించడానికి వచ్చిన ఐటీడీఏ పి సంబంధిత అధికారులు.